# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

OFFICIAL REPORT

గురువారం, ఫిబ్రవరి 16, 2012

13 వ శా. స. IX సమావేశం, వాల్యూం -- I నంబరు -- 3

శక సంవత్సరం – 1933, మాఘం –27

**THURSDAY, THE 16th FEBRUARY, 2012**

**13 L.A. IX SESSION, VOL— I No. - 3**

**27 - Magh, 1933 - S.E.**

#


శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీమతి వి.గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణ రావు |
| | | శ్రీ జి. వెంకటకృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీ వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ జె. రామలింగేశ్వర రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ హెచ్. ఎ. షఫీ |
| | | శ్రీ ఎం. విజయ రాజు |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| | | శ్రీ పి. వి. సుబ్బారెడ్డి |
| | | శ్రీ టి. బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సూరజ్ బహదూర్ |
| | | శ్రీ కె. రాజ్ కుమార్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీ ఎస్. రామ నరసింహం |

చీఫ్ రిపోర్టర్ : శ్రీ బి.ప్రభాకర్ రావు

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## ( 13వ శాసన సభ )

## (9వ సమావేశం : మూడవ రోజు)

## గురువారం, ఫిబ్రవరి 16, 2012

## సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు )

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమం

వాయిదా తీర్మానాల అనుమతి గురించి

2. సభా కార్యక్రమం

వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

3. సభా సమక్షంలో ఉంచబడిన పత్రం

4. సభా కార్యక్రమం

వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

------------

**ఆంధ్రప్రదేశ్ శాసన సభ**

**గురువారం, ఫిబ్రవరి 16వ తేదీ , 2012**

....

ఉ.9.00

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

ఉ.

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

MR. SPEAKER: Adjournment Motions have been received today.

Adjournment Motion given notice of by Etala Rajender Garu and others and Sri E. Lakshmi Narayana Garu "Regarding the need to adopt a Resolution for formation of Separate Telangana State" is disallowed.

Adjournment Motion given notice of by Sri G. Mallesh Garu and others "Regarding implementation of Rural Employment Guarantee Scheme" is disallowed.

Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy Garu "Regarding drought situation in the State" is disallowed.

(కొందరు టి.డి.పి సభ్యులు "రాష్ట్ర ప్రజలపై నిషా కిరణాలు" "గాంధీ వారసులు కాదు, ** • వారసులు", " ఎ.సి.బి జాబితాలో 8 మంది మంత్రులు" అని రాసి ఉన్న ప్లకార్డులను చేబూని స్పీకర్ పోడియం వద్ద నిలబడి ** అని నినాదాలు చేయసాగారు)

(కొందరు టి.ఆర్ సభ్యులు "తెలంగాణ ఏర్పాటుకై శాసనసభలో వెంటనే తీర్మానం ప్రవేశపెట్టాలి" "మంత్రి పదవులు కావాలా, మాతృ భూమి కావాలా" "సకల జనుల సమ్మె సందర్భంగా తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలి" "తెలంగాణ అంశం క్లిష్టమైనది కాదు, కాంగ్రెస్ పార్టీనే అతి క్లిష్టమైనది" అని రాసి ఉన్న ప్లకార్డులను చేబూని స్పీకర్ పోడియం వద్ద నిలబడి "జై తెలంగాణ, జై జై తెలంగాణ" అని నినాదాలు చేయసాగారు).

MR.SPEAKER: I have agreed yesterday that we will take up your discussion and Government has also come forward. I request the Hon'ble Members to please co-operate. మీరందరు సభా సమయాన్ని ఉపయోగించుకొని చర్చల్లో పాల్గొంటే ఉపయోగకరంగా ఉంటుంది. సభ జరగాలా, లేదా చెప్పండి? దయచేసి మీరు చర్చల్లో పాల్గొనండి. మీరు చర్చల్లో పాల్గొని ఈ అంశంపై మాట్లాడండి. మనం సభా సంప్రదాయాలు మరియు నిబంధనల ప్రకారం నడుచుకోవలసి

---

• Expunged as ordered by the Chair

ఉంటుంది. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుకున్న తర్వాత తప్పనిసరిగా చర్చించుకుందాం.

(అంతరాయం)

It is very unfortunate. ప్రతి రోజు ఇలా సభా సమయాన్ని వృథా చేస్తే ఎలా? శాసనసభ సమావేశాలు మొదలై ఇవాల్టికి మూడో రోజు. Yes, Minister for Legislative Affairs.

శ్రీ డి. శ్రీధర్‌బాబు (శాసన సభా వ్యవహారాల శాఖా మంత్రి)ః అధ్యక్షా, మీ ద్వారా మరొక్కసారి ప్రతిపక్షాలకు మనవి చేసేదేమిటంటే, మేం ఏ రకమైన చర్చలకైనా సిద్ధమే. సభా సంప్రదాయాలను, సభా హక్కులను అగౌరవపరచే విధంగా వారు వ్యవహరిస్తున్నారు. వారికి నిజంగా సంబంధిత అంశంపైన చర్చ జరగాలని ఉంటే వారు తప్పనిసరిగా సభ జరిగేందుకు సహకరిస్తారు. ఇప్పటికే రెండు రోజుల సభా సమయం వృథా అయిందని ప్రజలందరూ గమనిస్తున్నారు. ఇక్కడ ప్రభుత్వం వైపు నుంచి కూడా మేం చెప్పాల్సింది కూడా ఉన్నది. ఈ రోజు మీరు కచ్చితమైన నిర్ణయం తీసుకుని సభ సజావుగా నడవడానికి ప్రయత్నం చేయండి. మేం సభ ద్వారా ప్రజలకు జవాబు చెప్పాల్సిన అవసరం ఉన్నది కనుక సభ సజావుగా జరగనివ్వమని ప్రతిపక్షాలను కోరుతున్నాను. దయచేసి మీరందరూ సహకరించండి. ఏ రకమైన అంశంపైన అయినా సరే ప్రభుత్వం వెనకాడకుండా చర్చలకు సిద్ధమేనని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః శాసనసభ సమావేశాలు మొదలై ఈ రోజుకు మూడవ రోజు. దయచేసి సమయం వృథా కాకుండా సహకరించండి.

(అంతరాయం)

I have agreed yesterday that we will take up your discussion and Government has also come forward. I request the Hon'ble Members to please co-operate. Third day also we are not utilizing the House time. Please co-operate.

(REPEATED INTERRUPTIONS)

The House is adjourned for half-an-hour.

(Then the House was adjourned for Half-an-hour at 9.07. a.m.)

ఉ.10.10

**(స్వల్ప విరామానంతరం తిరిగి సభ ఉ. 10.10 ని.లకు ప్రారంభమైంది)**

**(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

(సభ ప్రారంభం కాగానే టి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన సభ్యులు, సర్వశ్రీ పి. శ్రీనివాస రెడ్డి, ఎస్. సత్యనారాయణ, ఎన్. ఓదేలు, టి.హరీష్ రావు, కె. తారక రామారావు, ఇ.రవీందర్ రెడ్డి, కె. విద్యాసాగర్ రావు, కె.ఈశ్వర్, జి. అరవింద్ రెడ్డి తదితరులు వారి స్థానాల్లో నుంచి పోడియం వద్దకు చేరుకుని, "పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లును ప్రవేశపెట్టాలని, శాసన సభలో తెలంగాణ తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని, రాజకీయ పార్టీలు ప్రజలకిచ్చిన వాగ్దానాన్ని, మాటను నిలబెట్టుకోవాలని, తెలంగాణ అంశంపై ఎమ్మెల్యేలు స్పందించాలని, జై తెలంగాణ, జై జై తెలంగాణ" అని వ్రాసిన ప్లకార్డ్స్ చేతబూని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

(అదే సమయంలో బి.జె.పి.కి చెందిన శ్రీ ఇ.లక్ష్మినారాయణ తన స్థానంలోనే నిల్చొని, "శాసన సభలో తెలంగాణ తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని" వ్రాసి ఉన్న ప్లకార్డ్ చేతబూని నినాదాలు చేయసాగారు)

(తెలుగు దేశం పార్టీ సభ్యులు, శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్, కె.ఇ.ప్రభాకర్, ఎ.ప్రవీణ్ కుమార్ రెడ్డి, అబ్దుల్ ఘని, బి.కె.పార్థసారథి, పల్లె రఘునాథరెడ్డి, బి.దుర్గా ప్రసాద్ రావు, డా.పరసా వెంకట రత్నం, యన్.అమర్‌నాథరెడ్డి, శ్రీమతి పరిటాల సునీతమ్మ, శ్రీమతి తానేటి వనిత, శ్రీమతి హెచ్. హేమలత, శ్రీమతి సత్యవతి రాథోడ్, కె.సీతా దయాకర్ రెడ్డి, ఎ.రేవంత్ రెడ్డి తదితరులు"ఎ.సి.బి. నివేదికను బయటపెట్టాలని, మద్యం మంత్రులు రాజీనామా చేయాలని, మద్యం మంత్రులను తొలగించాలని, ముఖ్యమంత్రీ, మద్యం మామూళ్ల మత్తులో నీ వాటా ఎంత?, అవినీతి మంత్రులకు కొమ్ముకాస్తున్న ముఖ్యమంత్రి, గాంధీ వారసులు కాదు బ్రాందీ వారసులు, ఎ.సి.బి. జాబితాలో ఎనిమిది మంది మంత్రులు, ప్రభుత్వ ఉద్యోగులపై ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి" అని వ్రాసి ఉన్న ప్లకార్డ్స్ చేతబూని పోడియం వద్ద నిల్చొని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

MR.SPEAKER: I can only request the Members to cooperate. What can I do? ఇప్పటికే సమావేశాలు ప్రారంభమై నేటికి మూడవ రోజు. ఈ రోజైనా సభా సమయాన్ని మనం వృద్దా చేసుకోకుండా సక్రమంగా ఉపయోగించుకోవడానికి ప్రయత్నిద్దాం. దయచేసి మీ స్థానాల్లోకి వెళ్లి కూర్చొండి. మీరు లేవనెత్తే అంశాలన్నింటిపైనా సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని నిన్న

గౌరవ ముఖ్యమంత్రి చెప్పారు. అన్ని విషయాలను మీరు చర్చించండి. ప్రజలు ఎదురుచూస్తున్నారు. మీ సమయాన్ని వృథా చేసుకోకుండా అన్ని విషయాలను చర్చించండి. చర్చలో మీరు పాల్గొని మాట్లాడండి. Already we have wasted two full working days. This is the third day. Atleast on third day, please cooperate. This is very unfortunate. We cannot run the House like this. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ఈ విధంగా అడ్డుకోవడం సబబు కాదు. దయచేసి సహకరించండి. అన్ని విషయాలను సభలో చర్చకు చేపట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. చర్చించేందుకు ముందుకు వచ్చింది. ప్రభుత్వమే అన్నింటికి సిద్ధంగా ఉన్నప్పుడు మనం ఈ విధంగా అభ్యంతరం చెప్పడం తగదు. ఎవరికైనా సరే వేరే అభిప్రాయం ఉండాల్సిన అవసరం ఏముంది? మీరు లేవనెత్తే అన్ని విషయాలను నేను పరిశీలిస్తాను.

(టి.ఆర్.ఎస్. సభ్యులు మరియు తెలుగు దేశం పార్టీ సభ్యుల నినాదాలతో సభకు అంతరాయం)

(అదే సమయంలో అధికార పార్టీకి చెందిన సభ్యులు, సర్వశ్రీ యం. రాజేష్ కుమార్, జోగి రమేష్, ఎన్. శేషారెడ్డి, షేక్ మస్తాన్‌వలి, ఎ.సురేష్ తదితరులు వారి స్థానాల్లో నిల్చొని నినాదాలు చేయసాగారు).

No, it is very very unfortunate. Please don't use placards. It is not correct. సభ సజావుగా జరగడానికి సహకరించండి. మీరు లేవనెత్తే అంశాన్ని మంగళవారం నాడు చర్చకు చేపట్టేందుకు అంగీకరించడం జరిగింది. నిన్న ఫ్లోర్ లీడర్స్ సమక్షంలో చర్చించాం. Please don't waste the time of the House. There are two separate issues, not one issue. You must cooperate. డిమాండ్స్‌లో అన్ని విషయాలను చర్చించడం జరుగుతుంది. అందులో పాల్గొనండి. గవర్నర్స్ అడ్రస్‌లో పాల్గొనండి. అన్ని విషయాలను ప్రస్తావించండి.

(టి.ఆర్.ఎస్. సభ్యులు మరియు తెలుగు దేశం పార్టీ సభ్యుల నినాదాలతో సభకు అంతరాయం)

మూడవ రోజున కూడా మనం సభా సమయాన్ని ఇలా వృథా చేసుకుంటున్నాం. అది కరెక్టు కాదు. బయట ప్రజలు ఎదురుచూస్తున్నారు. ప్రజా సమస్యలను చర్చించడానికి సభను మంచి వేదికగా ఉపయోగించుకుంటే మంచిది.

All the questions are postponed.

All the papers included in the Agenda are deemed to have been laid. All the Members, please cooperate.

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రం

**<u>24th Annual Report of the Andhra Pradesh Beverages Corporation Limited for the year 2010-2011</u>**

Sri M.Venkata Ramana Rao, Minister for Excise & Prohibition laid on the Table a copy of the 24th Annual Report of the Andhra Pradesh Beverages Corporation Limited for the year 2010-11 as required under Section 619 (3) of the Companies Act, 1956.

మూడవ రోజైనా సభా సమయాన్ని వృధా చేయకండి. దయచేసి సహకరించండి. I can only request you, please cooperate. ప్రజా సమస్యలన్నింటిపైనా చర్చించుకుందాం. దయచేసి అందరు సహకరించాలి. కనీసం ఈరోజైనా సభను నడిపిద్దాము. దయచేసి సహకరించండి. మంగళవారం ఉదయం మీరు లేవనెత్తే అంశాలన్నింటిపైనా చర్చ చేపట్టేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఆ చర్చలో మీరు పాల్గొనండి. చర్చించండి. ఎంత సమయమైనా సరే నేను ఇస్తాను. దయచేసి సహకరించండి.

We have already postponed the Question Hour. Please cooperate. Already we have lost two days. Government has already told in the Floor Leaders meeting yesterday. It is very very unfortunate. We are loosing third day (today) also.

(టి.ఆర్.ఎస్. సభ్యులు మరియు తెలుగు దేశం పార్టీ సభ్యుల నినాదాలు కొనసాగింపు, సభకు అంతరాయం)

ఈ విధంగా సభను జరుపుకోవడం సాధ్యం కాదు. I request the Floor Leaders to come to my chambers for a meeting.

The House is adjourned for half-an-hour.

Then the House was adjourned at 10.17 a.m.

మ.12.00

(The House met at 12.06 pm and the Hon'ble Speaker was in the Chair.)

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

(At this juncture, the Hon'ble Members belonging to TDP, TRS rushed towards the Podium of the Hon'ble Speaker and while displaying placards raised slogans.)

MR. SPEAKER: All the Floor Leaders have tried their level best. I am also requesting the Members to please co-operate.

('' అసెంబ్లీలో తెలంగాణాపై తీర్మానం ప్రవేశ పెట్టాలని టిఆర్ఎస్ పార్టీ సభ్యులు పోడియం వద్ద నుండి నినాదాలు చేయసాగారు'' )

అందరూ సహకరించండి..

( ''మద్యం మంత్రులను వెంటనే తొలగించాలని తెలుగు దేశం పార్టీ సభ్యులు పోడియం వద్ద నుండి నినాదాలు చేయసాగారు )

మూడు రోజులూ మనం శాసన సభ సమయాన్ని వృధా చేసుకున్నాము. దయచేసి అందరూ సహకరించండి. మద్యం అంశం గురించి మీరు తరువాత మాట్లాడవచ్చు. This is not correct. Please co-operate. దయచేసి సహకరించండి.

( అంతరాయం )

ప్రభుత్వం తరపు నుండి వారు స్పందించి మద్యం అంశం మీద చర్చకు మంగళవారం ఉదయం సమయాన్ని నిర్ణయించి మీ దృష్టికి తీసుకురావడం జరిగింది. డిబేట్ అయ్యేటప్పుడు ఈ అంశం మీద చర్చించుకోవచ్చు. గవర్నర్‌గారి ప్రసంగానికి గాను వారికి ధన్యవాదాలు తెలిపే బాధ్యత సభకు ఉంది. కావున అందరూ సహకరించండి.

( అంతరాయం )

మూడు రోజులూ సభా సమయం వృధా అయ్యింది. దయచేసి సహకరించండి.

( అంతరాయం )

ప్రభుత్వం స్పందించి మద్యం అంశం మీద పూర్తి స్థాయిలో చర్చ జరుపుతామని ముందుకు వచ్చింది.

(Interruptions)

I do not expect you also to come near the Podium.

(Interruptions)

Please co-operate. దయచేసి సహకరించండి.

SRI P. KESHAV: We co-operate fully, Sir.

MR. SPEAKER: Minister for Legislative Affairs.

(Interruptions)

I will ask the Government to make one more appeal. Minister for Legislative Affairs.

శ్రీ డి. శ్రీధర్‌బాబుః అధ్యక్షా, ఈ సభ ద్వారా మరొకసారి ఛెయిర్‌కి సహకరించవలసిందిగా కోరుతున్నాను. నిన్నటి నుండి సభ సజావుగా జరగాలనే ప్రయత్నానికి సహకరించవలసిందిగా వారిని కోరడం, తెలుగు దేశం పార్టీ వారు సహకరించక పోవడం దురదృష్టకరం. ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ జరిగింది. ఇందాక గంటన్నర నుండి తమరే విన్నారు. మీరు చెప్పిన దాని ప్రకారంగా సభ నడపడానికి ఈ రోజు ప్రభుత్వ పక్షం నుండి ప్రతి ప్రశ్నకు జవాబు చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని సమయం కేటాయించవలసిందిగా కోరడం జరిగింది. దానికిగాను తమరు సానుకూలంగా అంగీకరించారు. ఆ విధమయిన ప్రయత్నానికి కూడా తెలుగు దేశం పార్టీ సహకరించకపోవడం చాలా దురదృష్టకరం. ఈ రోజు కూడా చెబుతున్నాము. మేము వారు లేవనెత్తే ప్రతి అంశం మీద జవాబు చెబుతాము. చర్చకు సిద్ధంగా ఉన్నాము. వారు కేవలం రాజకీయ ఉద్దేశ్యంతో, ఒక రాజకీయ లక్ష్యంతో చేస్తున్న కార్యక్రమం. పస లేని వారి ప్రయత్నాన్ని ప్రజలందరూ చూస్తున్నారు. ఏమైనప్పటికీ వారికి దమ్ము ఉంటే, ధైర్యం ఉంటే సభలో చర్చించమనండి. అన్నింటికి జవాబు చెబుతాము. తెలుగు దేశం పార్టీ వారు లేవనెత్తే ప్రతి అంశానికి తప్పకుండా జవాబు చెబుతాము.

మ.12.10

మీ వంతు ప్రయత్నంగా మీరు గంటన్నర సేపు ఫ్లోర్ లీడర్స్ అందరితో సమావేశం ఏర్పాటు చేశారు. మేము కూడా అక్కడ కూర్చొని విన్నాం. వారి నాయకుడు గానీ, డెప్యూటీ నాయకుడు గానీ, సంబంధించిన మిత్రులు గానీ ఏ ఒక్క కోణంలోనైనా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా, ప్రజలకు సంబంధించిన అంశాల విషయంలో మేము మాట్లాడనివ్వబోమని చెప్పారు. ఇది సబబా అధక్షా.

(అంతరాయం)

మీరు ప్రధాన ప్రతిపక్షంగా వహించాల్సిన పాత్ర ఇదేనా? వారి పాత్ర ఏమిటో కూడా తెలుసుకోలేని అయోమయ పరిస్థితిలో వారు ఉన్నారు. పోడియం వద్దకు రావడం, ఈ రోజు సభను వాయిదా వేయించడం ఇదేమిటి?

(అంతరాయం)

ప్రభుత్వ పక్షాన మేము నిలబడి సమాధానం చెబుతామని అంటే వారు భయపడిపోతున్నారు. వారు చర్చకు సిద్ధంగా లేరు.

(అంతరాయం)

( కొంత మంది తెలుగుదేశం సభ్యులు పోడియం వద్ద నిలబడి 'మద్యం మంత్రులను వెంటనే తొలగించాలి' 'ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, బ్రాందీ రాజ్యం దోపిడి రాజ్యం' అంటూ పలుమార్లు నినాదాలు చేశారు.)

( కొంత మంది టి.ఆర్.ఎస్. సభ్యులు పోడియం వద్ద నిలబడి ' తెలంగాణా అంశంపై శాసనసభలో తీర్మానం ప్రవేశ పెట్టాలి' అన్న ప్లకార్డులు ప్రదర్శించారు.)

టి.ఆర్.ఎస్.సోదరులను అడుగుతున్నాను. వారికి సంబంధించి, ఈ ప్రాంతానికి సంబంధించిన ప్రధానమైన అంశంపై ఏదో కోణంలో చర్చకు వస్తే, ఆ చర్చ ద్వారా వారడిగే అన్ని విషయాలకు సమాధానాలు చెపుతాము.

(అంతరాయం)

దయచేసి వారిని కూడా సహకరించాల్సిందిగా కోరుతున్నాను.

MR. SPEAKER: The Government has made an appeal to both the parties. Please co-operate. విస్తృతంగా చర్చించవచ్చు. దయచేసి మీరు చర్చలో పాల్గొనండి. Please co-operate.

( కొంత మంది తెలుగుదేశం శాసనస సభ్యులు పోడియం వద్ద నిలబడి 'మద్యం మంత్రులను వెంటనే తొలగించాలి' 'ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, బ్రాందీ రాజ్యం దోపిడి రాజ్యం' అంటూ పలుమార్లు నినాదాలు చేశారు.)

MR. SPEAKER: Please co-operate. Please do not raise slogans.

(Continuous interruptions)

The House is adjourned to meet again tomorrow at 9.00 A.M.

(The House then adjourned at 12.11 P.M to meet again at 9.00 A.M on Friday, the 17th February, 2012.)